The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూర్పుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) MONDAY 31-12-1934	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

1021499

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ మార్గశిర బ॥ ౧౦ సోమవారము ౨౭-౩-౪౪ఫ. { సంచిక ౬౪

అస్పృశ్యతా విషయములు

(చిత్రగుప్తుడు)

ఖమ్మంలో సభలు జరుగుచుండగా దాశరథి వేంకటాచార్యులు అనునొక పెద్దమనుష్యుడు వైష్ణవులనొక కరపత్రమును అచ్చుగొట్టించి ఖమ్మం సభాసదులలో పంచిపెట్టినారు. అందలి విషయము లొక్కొక్కటి విమర్శింతము

(౧) మనువుగారు „చండాలశ్వపచానాంతు బహిర్గ్రామే ప్రతిశ్రయః" చండాలశ్వపచులను నూరిబయట నుంచవలసినదని చెప్పినారట

అయితే చండాలపద నిర్వచనము మనువుగారు ననితర స్మృతికారు లేమిచేసియున్నారో చూతము.

శూద్రాదాయోగవః క్షత్తా చండాలశ్చాధమోనృణాం
వైశ్యరాజన్య విప్రాసు జాయంతే వర్ణసంకరాః
మనువు. ౧౦ అ ౧౨ శ్లో.

బ్రాహ్మణస్త్రీయందు శూద్రునివలన బుట్టినవాడు చండాలుడని పైదాని యభిప్రాయము.

ఇక శ్వపచుడనగా కుక్కలతినువాడు. ఎవ్వరైన అట్టితినుచున్నారా? పూర్వము ఎవరైన తినినారంటే విశ్వామిత్రుడుకూడ అన్నాడు. అది పాతకథ. ఇప్పుడు శ్వపచులేలేరు. మరియు గ్రామము బయటల నిండ్లుండవలెననునాదేశమును విచారింతము. ఈ కాలములో పట్టణములలో నంతటో చండాలబ్రువుల యిండ్లు బ్రాహ్మణ, క్షత్రియ వైశ్యుల యిండ్లప్రక్కనే యున్నవి. గ్రామములలో నింకను అనేకస్థలములందు గ్రామము వెలుపట చండాలుర యిండ్లుండుటవలన మనుశాసనమువర్తింపనేరదు. ఒకచండాలుడు గ్రామాంతర్భాగమందిల్లు కట్టుకొనగూడదని సర్కారుశాసనములేదు. ఒకవేళ నిర్బంధమేర్పడెనన్నను అది లెక్కకురాదు. ఏలనశాస్త్రరీత్యా కేవలము చండాలుడే కాక నాయిబ్రాహ్మణు లనబడు మంగలివారికిని నీయాదేశము మనువులో నేకలదు.

(౨) „రాత్రౌనవిచరేయుశ్చ గ్రామేషు నగరేషుచ దివాచరేయుః" అని రాత్రిపూట గ్రామములో చండాలురు తిరుగరాదని మనువు శాసించినారని ఆచార్యవారుదహరించినారు.

ఈశాసనము మంగలివారికికూడ కలదు. కాని యిప్పుడు మంగలివారి కేదోషములేదు వారు నాయిబ్రాహ్మణులైపోయినారు.

నీచజాతులలో మనువు చండాలశ్వపచులను మాత్రమే చెప్పలేదు. ఏయధ్యాయమందదియున్నదో ఏభాగమునుండి మన ఆచార్యగారి శ్లోకముల నుదహరించినారో అదేభాగములో ఆదేశ్లోకములవద్దనే యీశ్లోకముకూడ కలదు.

శ్లో॥ మత్స్యఘాతో నిషాదానాం
త్వష్టిస్త్వాయోగవస్యచ
మేదాంధ్ర చుంచుమద్గూనా
మారణ్య పశుహింసనం"

అనగా నిషాదుడు చేపలుపట్టవలెను. ఆయోగవుడు వడ్లపనిచేయవలెను. మేదుడు, అంధుడు, చుంచువు, మద్గుడు వీరు అడవిజంతువులచంపి ప్రాణము నిర్వహింపవలెను.

ఇంకేమి జవాబు చేయబడునో తెలియదు, వడ్లవారు నంగడులటనే వీరును గ్రామము బయటనుండవలెనని శాస్త్రశ్లోకము చెప్పుచున్నది మరి ఆంధ్రులు మాంసము మ్ముదలెవరుకదా! ఆచార్యవారాంధ్రులే కాదు ద్రావిడులో తెలియదు. ద్రావిడులైనను తప్పించుకోరు.

„పౌండ్ర కౌడ్రాంధ్ర ద్రవిడాః
కాంభోజ యవనాశ్శకాః"

ఇత్యాది దేశీయులంతా శూద్రులే అని మనువు పదేలట్టినాడు. సూక్ష్మంగ విచారించిన మనువు ఉత్తరహిందూస్థానపు మనిషి. ఆయనకు దక్షిణదేశమంత యు గిట్టనేగిట్టదు

(౩) „అన్నమేషాం పరాధీనందేయం" వీరికన్నమే మనచేత పెట్టరాదు. అని ఆచార్యవారు వ్యాఖ్యానముచేసి వారు మనయన్నము వారడిగినకావా చిప్పకాండ్లను చేతితో పెట్టినాపకే కాలితో పెట్టినాసరే వారట్టముండిన గ్రహింతురు లేనన్న తాల్పుతిట్లు ఒట్టిపోవును. దీనికొక మనుప్రమాణ మవసరములేదు.

(౪) ఈజాతులు „వర్జనీయాస్సజ్జనైః" సజ్జనులు వర్జింపవలెను. వీరేకాదు పంచమహాపాతకులును వర్జింపదగినవారే. మనయుతప్పు తాముచెప్పుకొను బ్రాహ్మణులు, సామ్రాట్టులు, చిత్తకాయలు, వేశ్యలు వీరందరు దొంగలు అని మనువుగారు చెప్పినారు.

ఇంతకంటె ఆచార్యవారు వ్యతిరేకముగా వ్రాసినందుకు దండింపవలసియున్న వేదాంతమునకు దుమికినారు. ఇట్టి చండాలుర జాతులైన అధికులు యిచ్చు ధర్మవ్యాధుడు, విదురుడు, కణ్వుడు మొదలగువారికెవరు నమస్కరింపరు? వారిగుణములబట్టి గొప్పవారు వారియన్నము భుజించిరన్నారు. ఈధోరణిచూచి మా ఆచార్యవారు తమపూర్వవాదమును తామే ఖండించుకొన్నవారైనారు

చండాలాదులు జాతులైనవారికాలములో నున్నారు. వారు వేదమంత్రాల కర్థము చెప్పుచున్నారు. వారిలో కవులు పండితులు కలరు. నిత్యము స్నానముచేయుదురు. పరిశుభ్రముగా నున్నారు. సత్సాంగత్యము సజ్జనగోష్ఠి, సత్కర్మలు చేయుచున్నారు కావున ఆచార్యవారి వాదరీత్యా వారాదరణీయులే

ఆచార్యవారు పేరుపెట్టి శ్రీవైష్ణవులుగానున్నారు, వారికి కొన్ని ప్రశ్నలు వేయుచున్నాను

[౧] శ్రీమద్రామానుజ మహాయులవారు „మలు" నిపై చేయుటైనను నిత్యము వీధులందు వెళ్ళుచుండిరి అని ప్రపన్నామృతములో కలదు.

[౨] శ్రీమద్రామానుజపూజ్యపాదులవారు సత్యలకు మంత్రోపదేశము చేసినదా? ఉపదిష్టులందరు పూతులేకదా? చండాలురును వైష్ణవదీక్షపొందిన పూతులౌకారా!

[౩] శాస్త్రములు శాస్త్రములో అనిమాటికి మాటికి దహరించుట మానియా శాస్త్రములో వ్రాసిన ప్రకారం మీవరాచరించుచున్నారు. నటాకుల పాజేయము, అన్నవిక్రేతలు [ఈకాలము బ్రాహ్మణులవలెనే బహుళము] అపాంక్తేయులు, పంచమహాపాతకులు, సర్వమూష్యులు. ఇట్టివారు మనలో నెందరులేరు. ద్వాదశౌరసపుత్రులు, నియోగపద్ధతి, యిప్పుడు ఒప్పుకొందురా? శాస్త్రప్రకార మాచరింతురా?

[౪] తిరుప్పాణ్వారు శ్రీవైష్ణవులకు పూజ్యులేనా? వారు చండాలజాతివారేకదా?

[౫] నందనారు చండాలుడేకదా? చోఖామేళుడు చండాలుడే? వీరిని సర్వులేల పూజించిరి

[౬] చండాలాద్యనులోమజాతి స్త్రీల నుత్తమజాతి పురుషులు వివాహమాడిన అది చాలమంచి సంస్కారమని మనువు చెప్పినాడు ఎట్లన

యాదృగ్గుణేన భర్త్రాస్త్రీ సంయుజ్యేత యథావిధి
తాదృగ్గుణా సా భవతి సముద్రేణేవ నిమ్నగా.

ఏరు సముద్రములోకలసి సముద్రగుణము నే పొందినట్లు స్త్రీ యే భర్తను చెందునో అతనిగుణము నే పొందును అని

ఆదెట్లన—మనువుగారే ఉదాహరణము చూపినారు.

శ్లో॥ అక్షమాలా వశిష్ఠేన సంయుక్తాధమయోనిజా
శారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతాం
ఏతాశ్చాన్యాశ్చ లోకేస్మి న్నపకృష్టప్రసూతయః
ఉత్కర్షం యోషితః ప్రాప్తాః స్వైస్స్వైర్భర్తృగుణైః శుభైః

అక్షమాల, సారంగి అనుస్త్రీలు చండాలురు కావనుటకు వీలులేదు. „అధమయోనిజా" అని మనువుగారు సెలవిచ్చినారు కొందరు తెలివిమంతులు అక్షమాల అనగా అరుంధతిదేవి మాదిగవాడలో పెరిగినదేకాని మాదిగది కాదందురు „అధమయోని"లో „జా" అనగా పుట్టినదని మనువుగారు సెలవిచ్చినారు. ఈయిరువురు వశిష్ఠులవారిచేత(అనగా శ్రీరాము చంద్రప్రభుగురువులు)మందపాలమహర్షిచేత వివాహమాడబడినారు. ప్రతిలోమానులోమవివాహములో అరంభతమ్ము"ను మాచితీరవలెను [ఆచార్యవారికి వివాహమైనకోలేదో!] ఇంతే కాదు „అన్యాశ్చ" „అపకృష్టప్రసూతయః" ఇతర నీచజాతి స్త్రీలుకూడ యిదేవిధముగా బ్రాహ్మణాద్యుత్తమజాతి పురుషులను వివాహమాడి బ్రాహ్మణులైపోయినారు కావున ఆచార్యవారూ, యీసవాళ్ళకేమి జవాబు.

జవాబిచ్చినతరువాత కావలసిన వాదాంతరవిషయములను నెమ్మదిగా సాగింతుముగాక యనరా?

అస్పృశ్యతా విషయములు.

విచక్షణాకశూలుర విమర్శింపుడు. అస్పృశ్యత దోషము, నిది ప్రాచీనుల నాచుకొనవలెను. నివ్యదికృతిమము. ఓటు వారెవరి యనదిని ఆఘుని అల్పాలున్నారు.

„శ్లో. చండాలశ్వపచానాంతు బహిర్గ్రామే ప్రతిశ్రయః" అని, మనువు, చండాలపుల్కసుల నూరిబైట నుంచవలయునని పదియవయధ్యాయమున నేబదియొకటవ శ్లోకమున వ్రాసెను. వీరూర, మనతోకలిసి యుండదగువారగు దురని యూర బెట్టెలవారిమును! అంతియకాక, వారికన్నమే మనచేత బెట్టరాదనెను. „శ్లో. అన్నమేషాం పరాధీనం దేయమ్" అని; యిట్టివారితో మనమేల కలిసియుండవలయును? అన్న మితరులచే బెట్టింపవలయునట. పైశ్లోకపానంతరమునందే వ్రాయబడియున్నది. „శ్లో. రాత్రౌ న విచరేయుస్తే గ్రామేషు నగరేషుచ, దివాచరేయుః" రాత్రియందీయస్పృశ్యులు గ్రామ, నగరములందు దిరుగరాదట. దానియర్థము ప్రమాదముతో నెవరేని చీకటియందు తాకుదురని, దివాచరేయుః, అనినాడు మనువు. అట్టివారి మనమెట్లు ముట్టుకొనవలయును? శ్లో. చండాలేనతు సోపాకః పుల్కసాం జాయతే పాపస్సదా, సజ్జనగర్హితః" ఈ జాతులు సజ్జనులచే గర్హింపదగినవనియు, „శ్లో. బాహ్యానామపి గర్హితః" అనియు మనువు,

శ్లో. శూద్రేణ సహ భుక్త్వాన్నం
చాంద్రాయణ మథాచరేత్.

శూద్రునితో ప్రమాదముగా దినినచాంద్రాయణమాచరించవలయునని, విజ్ఞానేశ్వర వ్యాఖ్యానమున, శంఖుడు వ్రాసెను. „శ్లో. అమేధ్యరేతో గోమాంసం చండాలాన్నమథాపివా, యదిభుక్తంతు విప్రేణ కృచ్ఛ్రం చాంద్రాయణం చరేత్." ఈశ్లోకమున చెప్పబడినట్లు చండాలాన్నము దిననేని చాంద్రాయణము చరింపవలయునని పరాశరస్మృతి ౧౧ అ ౧వ శ్లోకము. „కులధర్మాంశ్చ సర్వతః వర్జయంతిచ యే ధర్మం తేషాంధర్మో న విద్యతే" యని. కులధర్మముల నెవ్వరువిడతురో వారికి ధర్మమేలేదని; భారత శాంతిపర్వ ౩౬ వ అధ్యాయమునందున్నది ఇట్లెన్నియో ప్రమాణములు కలవుగాన, వీనినివిచారించి మనపూర్వు లీట్లేనడచిరి, మనమెట్లునడువవలయును? వారికుపకరింపదలచిన ధనధాన్యముల నొసగుడు ఈప్రకారము వీరలస్పృశ్యులైనను, జ్ఞానము కలుగునేని వీరలును వధికులేయగుదురు ఎట్లన్న సత్యవత విప్రుని గూర్చి„శ్లో. యః క్రోధమోహౌ త్యజతే తందేవా బ్రాహ్మణం విదుః, ఎవడు క్రోధమోహముల విడుముతో వానిని దేవతలును బ్రాహ్మణునిగా నెరుంగుచున్నారను వాక్యము మరియుకొని శ్లో. నక్షత్రే న భగవన్ ధర్మం కోత్పిలపే మహిః, సివ్రనిశ్చయముగా ధర్మముల నెరుంగను నాయభిప్రాయము గావ, „న్యాధః పరమధర్మాత్మా న తే వేద్మి సంశయాన్" ధర్మవ్యాధుడు ధార్మికుడనియు శిష్యసాధ్వీ ధర్మము తెలుపగలడనుటచే ధర్మమును నెరింగిన వాడు జాత్యాన్నత్య మవసరములేక మే చిన్నలు పెద్దలగుదురు పెద్దలు చిన్నలగుదురు, భారత అరణ్య ౨౦౮ అధ్యాయము ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే, యనియు „మం వర్ణాను వర్తన్తే మనుష్యాః పార్థ! సర్వశః, భ-గీ ౩-౨౩-అని పలికిన కృష్ణుని భీష్మద్రోణాదులెత్రిక్క మాంచెన మధుసూదన! కేవలం పుణ్డరీకాక్ష' భుక్తంవృషలభోజనమ్, విదుల భీష్మాదుల విడచి శూద్రునింట భుజించితివెను మాధి, అంటివనినదిగాక బుషి, వినయాన్నాని బుభుజే శుచీని గుణవన్తిచ అతడు పవిత్రుడగుట చే భాతివిజాదశ కృష్ణ దానిముభునియన్నమును పవిత్రమునేసెను ఇక రాముడు „శబర్యా పూజితస్సమ్యగ్ రామో దశరథాత్మజః, రాముడు శబరిచే నెట్లో పూజింపబడెను." „భక్త్యైకనిష్ఠకరోత్యహో వనచరో ఘిక్తావిచారసాయుతే, కన్నప్ప నువశీకరింపుని చేసెను. శంకరుడు „ఆస్యాము విద్యామృత్యాప్రియో భవత విధవాకల్పకశ్చిన్న, అట్టి మైత్రీనివార అభాదీ ద్రావిడుడు విధవాలను విద్యనొసంగబడి వివాహము చేయించబూనినప్పు డాకారి, „శ్లో భోభో విప్రా వదర్త్వ్య మేతద్విదురసంజ్ఞ...తేనెసము... వైలక్షణ్యం... పార్థివ! ...మహారాజ! యీ... „శ్లో. విష్ణుభక్తోద్విజాతః ... విష్ణుభక్తి ... చండాలుడైనను ద్విజుని... ద్విజులు శ్వపచునకన్న, నధముడని ... మాధ్యమాధికారమునకు గౌరవమొసంగుట ... యి పురాతన చరిత్రామృతము లిదే బోధించుచున్నది.

ఖమ్మంమెట్టు, } ఇట్లు,
13-12-38 } దాశరథి వెంకటాచార్యులు }

సర్పముల పడగలపై భగవంతుని పాదచిహ్నములు

ఒక సంశయము

పింగిలి వేంకటరామారెడ్డి దేశముఖుగారు

శ్రీ ఆంధ్రభాగవతమునందు కాళీయమర్దన ఘట్టమున నవరసభరితమగు అందు చెప్పబడిన యొక విషయము సందేహాస్పదముగా కనిపించినందున విద్వాంసులగు పండితులపరిశీలనకొరకు నిందు పొందుపరచుచున్నాను.

శ్రీ భగవానుడగు శ్రీకృష్ణుడు తన బాల్యదశలో గోవులగాచుచు నొకనాడు అగ్రజుడగు బలభద్రుడు తనవెంట లేనిసమయములో గోపాలురగూడి గోవుల మున్ముందుగా యమునానదీ సామీప్యములోనున్న కాళిందీ హ్రదమునకు వెళ్లినప్పుడు దాహముతో నుండియున్న గోవులు గోపాలకులు హ్రదములోని విషపూరితమగు నీళ్లు త్రాగి ప్రాణములను బాసియున్న మాచి విషవహ్ని శిఖలచే నొప్పుచున్న హ్రదమును జూచి కాళీయుని మదమణచి [illegible] విగతప్రాణులగు [illegible] జీవింపజేసి [illegible] హ్రదము వదలి పొమ్మని [illegible] కాళీయుని [illegible] భాగవతములో [illegible] చెప్పబడియున్నది.

ఆ [illegible] పట్టుడిక.

సంశయమేమనగా

మయుపదము [illegible] శ్రీకృష్ణుడు [illegible] ఆనియుండుట వలన యాయనయు కాళీయుని [illegible] దీనితో సంబంధమున్నది [illegible] తెలియగోరెదను.

ఇక [illegible] యీపాదచిహ్నము [illegible].

యీచిహ్నములు నాగుపాములవి యనుటవలన వాని శిరములపయి [illegible] చూచుచున్నాము. పండితులు [illegible] విశేషముగ [illegible] వల్లనిచ్చుటను చూచినట్లయితే శ్రీకృష్ణుని పాదచిహ్నములే యని [illegible] అందరికిని తెలిసినవిషయము కాని నిజమదేనివచో యీతలంపు సరికాదని తోచుచున్నది.

నాగుపాములని పిలువబడునవి పెంటివి యనియు [illegible] యీజాతిలోని మగపాములు [illegible] పిలువబడుచున్నవి.

శ్రీకృష్ణుడు ప్రసాదించినవరము కాళీయునకు సంబంధించినదేకాని కాళీయుని భార్యలకు యిచ్చియుండలేదు [illegible] పాదచిహ్నములు మగజాతిపాములగు [illegible] శిరములపయి నుండవలయునే కాని ఆడుజాతిపాములను నాగులశిరములపయి నుండెడివసరము లేకుండెను. ఒకవేళ మనము యీవరము కాళీయునకే కాక యతని భార్యలకు కూడ యిచ్చియుండెనని తలంచినను నాగుల మరియు [illegible] శిరములపయి యీచిహ్నము లుండవలసియుండెను [illegible] శిరములపయి [illegible] చూచుచుండుటలేదు.

ఇట్టిసమయములో దిగువనుదహరించిన సందేహములు కలుగుచున్నవి

భాగవతములో చెప్పబడిన కాళీయుడు మరియు అతని భార్యలు మనము చూచుచుండిన యీ సర్పజాతికి సంబంధించినవారలేనా? అటులయినచో శ్రీకృష్ణుడు కాళీయునికి యిచ్చినవరము ఎంతవరకు విశ్వసనీయముయినది. వరమిచ్చిన మాట నిజమగుచో మగజాతియగు [illegible] శిరములపయి నుండవలసిన పాదచిహ్నములు నాగుపాములశిరములపయి నుండుటకు కారణమేమి

కాళీయునకే యిచ్చినవరము అయినను [illegible] నలుల [illegible] చిహ్నములు [illegible] కారణమేమి?

పాదచిహ్నములుగల నాగుపాములలో మగవి వరియు నాడువి కూడ యున్నవా?

యీప్రశ్నకు [illegible] తెలిసినవారెవరైన ప్రత్యుత్తరమియ్యగలరు.

[illegible] భాగవత [illegible] భక్తి [illegible] కృష్ణార్పణము [illegible]

నీవు దర్శించిన [illegible] మహోపనిషదిలో స్పష్టమాచిన దృశ్యముకలుగునని, సాయుజ్యపదప్రాప్తి కొరకని. అయితే రాక్షసేశ్వరముల లభించునని తాము రచించినవేళ భాష్యాంతరీకరణ మొనర్చిన గ్రంథములో వ్రాసినటుల తెలుగాంధ్ర భాగవతములో వ్రాయియుండలేదు గాని యీముఖమగు యీవిషయమును లేమి చెప్పబడియున్నది?

నే వెళ్ళిపోయపడనటుల కల్పించిన మాట నిజముగా నట కల్పన కాళీయునిభార్యలకే సంబంధించి లేయుకూడదా?

పయి విషయములను పరిశీలించి పండితమహాశయులు శాస్త్రీయభాగముగా నుండునటుల పత్రికాముఖమున నా సంశయనివారణ మొనర్పగలరని వాంఛ.

— —

స్థానిక వార్తలు

మ. ఘ. వ. ప్రభువుగారి ప్రయాణము

౧౭ జే హజ్జా (౧౭ అర్ది బెహిష్తు) శుక్రవారమునాడు ప్రభువుగారు నిజామాబాదు, ఔరంగాబాదు విజయముచేసెదరనియు, ౨౪ వ జీహజ్జా (౨౪ అర్ది బెహిష్తు) నాడు తిరిగిదయచేసెదరనియు పోలీసు అన్ని కార్యాలయములకు వచ్చినదట. ఈ విషయమును బల్దా కొత్వాలుగారు తగినయేర్పాటులకు ఆజ్ఞాపించినారని తెలిసినది.

శ్రీశ్రీశ్రీ మహారాణీ గారి ఆగమనము

౧౬ రమజాను తారీఖున శ్రీ మహారాణీగారు [మ. ఘ. వ. ప్రభువుగారి పట్టమహిషి] ఔరంగాబాదు పురమున సాయంత్రము వేళ రైలు స్టేషనుకువచ్చి, దివ్యములగుస్వాగతములతో రాజశకటముల నధిరోహించిరి. ఆసందర్భమున సూబేదారుసాహేబు తాలుకుదారుసాహేబు గార్లకు శ్రీవారితో సంభాషణభాగ్యములభించినది. ప్రజాసమూహముల దీవెనలతోలాహలముమధ్య శ్రీరాణిగారు నగరముకు విడలివచ్చిరి.

— —

వకీళ్ల పరిక్ష

అవ్వలు దువ్వుందర్జా వకీలుపరిక్ష — ౩ ఖ్వుందాదు శనివారమునుండియు, సువ్వందర్జా వకీలుపరీక్ష ౧ ఫర్వర్ది ౧౩౪౮ నుండియు హైకోర్టులో జరుగును.

— —

దేశీయ వస్తుప్రదర్శనము

త్వరలోనే నగరమునందు ఒకప్రదర్శనము జరుగనున్నది. దీనిలో ౫ శాఖలుండును, ౧. దేశీయ [ముల్కీ] వస్తువులు ౨. కుట్టుపనులు ౩. చిత్రలేఖనములు ౪. పురాతన చారిత్రకవస్తువులు ౫. ప్రభువుగారి పాలనకాలపు గ్రంథములు, పత్రికలు.

ఈ అయిదవశాఖవలన శ్రీవారి పాలనములో విద్యాభివృద్ధి ఎట్లుజరిగినదో ప్రదర్శించుట ముఖ్యోద్దేశము. కనుక గ్రంథకర్తలు తమతమ రచనలు [illegible] ప్రదర్శనకార్యనిర్వాహకులకు పంప ప్రార్థించబడుచున్నారు. అవి పనియైనతరువాత [illegible] కృతజ్ఞతతో తిరిగి పంపబడును.

— —

గౌరవ న్యాయాధిపతి

నగరములోని యొక గౌరవన్యాయాధిపతిపైన పోలీసువారు హత్యానేరము నారోపించిన్యవహారము నడుచుచున్నది. వీరుస్వయముగా అదాలతులో హాజరు కావలసిన పనిలేదనియు, వ్యవహారము పూర్తిగాతీర్మానమగువరకు జమానతుపయిననే వీరిని [illegible] హైకోర్టువారు ఆజ్ఞాపించినారు.

— —

విమానటపా

కరాచినుండి మద్రాసుకువెళ్లు టపావిమానము హైదరాబాదునగరములో ఆగి ఇచ్చటనుండి టపాగొనిపోవు ఏర్పాటులు జరిగినవి. డీ. న్ప్రకారము కరాచినుండి వచ్చువిమానము మన నగరమునకు జనవరి౨నాడు సాయంత్రముగం౫-౨౫ వేళ (బేగంపేటలోని జాగీర్దారు కాలేజికివెనుకవైపున స్టేషను తయారగువరకు) హాకీంపేటలో దిగగలదు.

— —

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

వాటాలుగా విభజింపబడిన మూలధనము ...	రూ. ౩,౩౬,౦౦,౦౦౦
చెల్లింపబడిన వాటాల మొత్తము	రూ. ౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వుఫండు	రూ. ౮౦,౦౦,౦౦౦

హెడ్ ఆఫీసు:— బొంబాయి

బ్రాంచీలు మ. ఘ. వ. నిజాంరాష్ట్రములోను హైదరాబాదు—పత్తర్ఘట్టిలో, సికింద్రాబాదులోను, ఔరంగాబాదులోను, జాల్నాలోను, సైలులోను, లాతూరులోను, రాయచూరులోను, వరంగల్లులోనుగలవు

ఇండియా అంతటను ౬౦ బ్రాంచి కార్యాలయములును, మరియు పే [illegible].

పబ్లిక్ డిపాజిట్లు మొదలైనవి రూ. ౨౫కోట్లకు మించియున్నవి. హైదరాబాదుకార్యాలయములో జెనానాస్త్రీలసౌకర్యమునకై వర్దాయేర్పాట్లుగల స్త్రీలశాఖయొకటి ప్రత్యేకముగా యేర్పరుచబడియున్నది. కాబట్టి జెనానాస్త్రీలిపుడు బ్యాంకుపనిని స్వయముగా జరుపుకొనవచ్చును.

అన్ని విధముల సూరక్షముపనియు బ్యాంకింగుపనియు జరుపబడును.

ఖమ్మములో సనాతనుల ప్రచారము

సనాతన ధర్మముయొక్క ప్రచారము శ్రీ ఉమామహేశ్వర శాస్త్రిలవారిద్వారా యిచ్చట జరుగుచున్నది. తృతీయాంధ్రమహాసభ ఇచ్చట జరుగుటవలన కొంత కదలికకలుగుట సంతోషావహము!

ఆహ్వానసంఘము

ఏరి ప్రతినిధులు యింకను కొన్నిపనులు పూర్తిచేసుకొనుటకై యిచ్చటనేయున్నారు. శ్రీయుత ఉన్నవ వెంకటరామయ్యగారుకూడ ఇచ్చటనేయున్నారు.

సందేశములు

తృతీయాంధ్ర మహాసభకు రాజాలమనియు మహాసభ జయప్రదముగా జరుగవలయుననియు కోరుచు పంపినసందేశములు కొన్ని మహాసభ పూర్తియైనతిరువాతవచ్చి అందినవి. మౌ. మహమ్మదు మెహదీసా॥ బాహెహాదూరుతు మోతమదుగారును, మౌ, గాలరు మహమ్మదుసా॥ హైకోర్టువక్లీలు, నిజామాబాదుగారును అట్టి సందేశములంపినవారిలో ముఖ్యులు.

మహాసభా ప్రదేశము

వారము దినములవరకు నగరమువలెనుండిన యీప్రదేశమిప్పుడు ఎప్పటివలె నిర్జనప్రదేశముగా మారినది. దారులుగా నేర్పరుపబడినచోట్లకు ఇరుప్రక్కల నుంచబడిన తెల్లనిరాళ్లు అక్కడక్కడ మిగిలి కానవచ్చుచున్నవి.

—

మధిరతాలూకా ఖతల్ మొకద్దమా

కాల్లూరు రామేశ్వరరావుగారి ఖతల్ మొకద్దమాలో స్పెషల్ మేజిస్ట్రేటుఅజ్లా సర్కారుగారి యిజ్లాసులో బహెసు పూర్తి ఆయ్యె [ఫైసల] తీర్పు వినిపించుటకై ౧౮ బహమను తేదీ నిర్ణయించనైనది. ౬౩ముద్దాయిలలో జేలువిచారణలో అయిదుగురు మరణించిరి. మిగిలి జేలువిచారణలోనున్నవారు ౯౧ మంది.

ఒకరు.

—

తాలీళ్లలో కోత్వాలుదప్తరము

—

రంజాను సెలవులలో ౨,౫,౭ ఇస్పందారు తారీఖులలో ఈదప్తరములో జమారివని జరుగుచునేయుండగలదు. నవాబు రహమతుయార్జంగు బహద్దరుగారియెదుట కాగితములు వారియింటిలో పేషులగుచుండగలవు.

—

మాల్గుజారి మాఫి

—

కాగాత్ తాలూకా చెట్లపోతారము జాగీర్దారగు మ. నసీరుద్దీనుసా॥గారు ప్రభువుగారి ఫర్మానుప్రకారము రూపాయకు పావులాచొప్పున మాల్గుజారినన్ను మాఫియిచ్చిరి.

—

బొంబాయి పోలిసుఅధికారి

—

బొంబాయి రాష్ట్రముయొక్క పోలిసు ఇన్స్పెక్టరు జనరలు మన నగరమున ప్రభుత్వాతిథులుగా బసచేసియున్నారు. వారుమనరాష్ట్రములోని గొప్పస్థలములను దర్శించెదరట.

—

ఏమిటీ రహస్యము?

(స్త్రీంభాద్రివాసి)

"రేపు పగలు రెండుగంటలనుంచీ నాల్గు గంటలవరకు మన[illegible]లో స్త్రీలసభ జరుగుతుం" దని ఇందాక చాటించారండీ. నాకు పోయివిం దామని చాలావున్నదండీ. ఏమంటారు? పోయి కాస్త సేపు కూర్చుండి నాల్గుమాటలువినివస్తాను! ఏమంటారు?

* * *

ఇందాక [illegible] మహాలక్ష్మమ్మ ఆమెకూతురు, ఇంకాఎందరో చుట్టుపట్టుల అమ్మలక్కలున్నా[illegible]చూశివచ్చారు! [illegible]. ఎంతో శృంగారంగా అలంకరించారంట! దేవేంద్రలో కంవలె ఉన్నదట! వేలమంది కూర్చుండి వినవచ్చునట! ఎన్నో[illegible]ములు చెప్పుతారట! పోయివస్తానే! [illegible]?

* * *

"[illegible]! [illegible] జరుగనేకూడ" దని మేము [illegible] మొత్తుకుంటూవుంటే—[illegible] నేనే నాయకత్వమువహించి, [illegible]జరుగకుండా, భగీ[illegible] నా మర్యాద ఏం కావలిపోతుంది? [illegible] అసలు పనికిరాదు; [illegible]!

* * *

నాకు తెలియక అడుగుతాను గదా, పోతే యేమౌతుందండీ! ఎక్కడెక్కడినుంచో వచ్చారట! చదువుకున్నవాండ్లంట! హిందూ ఆడవాండ్లేనట! ఆసీతాకుమారీ అనే అధ్యక్షురాలు బాగా వ్రాసి, ఉపన్యాసముచేసి మెప్పించగల మనిషిట! ఇతరస్త్రీలు ఎందరో బాగా చదువుకున్న — మంచి మర్యాదగల కుటుంబముల వారట! నాల్గు నిముషాలు అక్కడవుండి వాండ్లమాటలు వినగానే మనకొంప యేమి [illegible]పోతుందండీ? అంత భయం ఎందుకండీ? మనమూత్రె యేమైనా ఖర్చవుతుందా?

* * *

వాండ్లు దుర్బోధ చేస్తారనేనా? వినంగానే వాండ్ల దుర్బోధలలో పడిపోతానని అంత అనుమానము [illegible] చదువుకోవలెనంటారు! అంతేనా? [illegible] వచ్చిన క్రొత్త దినాలలోనేకాదు చిన్న[illegible]ఆడవాండ్లకు చదువు [illegible], [illegible] మాటవరాటకు "స్త్రీవిద్య" "స్త్రీ[illegible]" [illegible] వాండ్లే! అమాటే [illegible] దోష[illegible]వచ్చిందండీ! నేటికి [illegible]దేమి పోంగానే చెడిపోయెటు[illegible] మీరు యివాళ్ల సాయంత్రము [illegible]లేదా? "అంటరానితనము ఉండటం మంచిదికాదు" అని అధ్యక్షుడు ఉపన్యాసం చేశాడంటిరే! వినంగానే మీ వెనకటిబుద్ధి [illegible]. అట్లాగే నేనుకూడా [illegible] ఉపన్యాసం వినగానే బుద్ధి తక్కువ [illegible]కలసిపోతుందా బూరా?

* * *

మహాఅంటే, చిన్నపిల్లలకు పెండ్లిండ్లు చేయుటం మంచిదికాదంటారు! అంతేనా? ముసలివాండ్లు చిన్నపిల్లను పెండ్లి చేసుకోవద్దంటారు! ఆడవాండ్లకు మొగవాండ్లవలెనే మర్యాదకావలెనంటారు! పిల్లలను అమ్ముకోవద్దంటారు! అంతేనా? చిన్నతనములలో మొగడుపోయిన పిల్లలకు మళ్లీ పెండ్లిచేస్తే మంచిదంటారేమో? అంతేకదా? ఈమాటలు మీరు యెప్పుడూ అంటున్నవే కదా! దీంట్లోవచ్చిన తప్పేమిటండీ! యెందుకు వద్దంటారో చెప్పండి! అంటరానితనం ఉంచవద్దంటారు! అదేనా మీఆక్షేపణ?

* * *


నన్ను వూరికె యెందుకు సతాయిస్తావు? నీవుపోతే నామర్యాద మంట్లోకలసిపోతుంది? అసలుసంగతి అది! నీవనుకున్నవాటిలో ఒకటి[illegible] రణంకాదు! ఆడవాండ్లు చదువుకోవాలని అన్నవాణ్ని కానూనేను? చిన్నపిల్లలకు పెండ్లిండ్లు చేయకూడదు అన్నవాణ్ని కానూనేను? మనపల్లెకు [illegible] వచ్చిందాకా [illegible]లేదూ నేను? కన్యాశుల్క వరశుల్కములు వద్దనలేదూ నేను? బాలవితంతువులకు పెండ్లిండ్లు [illegible] బుద్ధిహీనునన్నా నేనూ? అంటరానితనము అట్లాగే వుంచమని అనేవాణ్నేనేను? స్వామి వివేకానందుడు వ్రాసిన వాక్యాలు చదివిచదివి, ఆలోచించి ఆలోచించి, అస్పృశ్యులను ఉద్ధరించవలెనని [illegible] నిర్ణయించినట్టుకాదూ? నీవు కారణాలు అడుగవద్దు: ఒక రహస్యంవుంది! పరమరహస్యం!! అది చెప్పరానిది!........ఊహూ! చెప్పను! నీవు వెయ్యిమార్లు అడుగు: చెప్పను! అందువల్ల వద్దంటున్నాను! తెలిసిందా!

* * *

ఏమిటా రహస్యం? * * *

* * *

చెప్పను! చెప్పను!! ఆతరువాత బెజవాడలో మహిళాసభ జరిగినప్పుడు నిన్ను పంపిస్తానులే! రేపటిసభకుమాత్రం నీవుపోవద్దు!



శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజగారు

ముదిరాజనాయకునికి సన్మానము

శ్రీభావనామ సం॥ మార్గశిర బ॥ [illegible] ఆదివారమునదినాంగ [illegible] ౩ [illegible] దినమున మధ్యాహ్నము [illegible] ఉస్మా[illegible] జిల్లా [illegible] ముదిరాజుల [illegible] ఘాధ్యక్షులగు శ్రీయుత కె. కృష్ణస్వామి [illegible] సంవత్సరము [illegible] మీదనగరు [illegible] సన్మానపత్రమొసగుటకై గొప్పసభ జరిగెను. శ్రీయుతులకు సన్మానపత్రమిచ్చింపబడెను.

బాలికల ఉన్నతపాఠశాల

[illegible] బహద్దరు [illegible] వారు అప్పట్లో బి.ఏ.ఎస్.ఎం.బి. [illegible] బాలికలఉన్నత పాఠశాలకు [illegible] రూపాయల విరాళము వ[illegible]యచేసిరి. కృతజ్ఞతతోస్వీకరించవలెనని [illegible] దర్శి[illegible] తెలుపుచున్నారు.

*

ఖమ్మంమెట్టు ఆంధ్ర మహాసభ సందర్భమున బాలికలఉన్నతపాఠశాలకు వాగ్దత్తము చేసిన [illegible] రూపాయలవిరాళమును శ్రీయుత నాంపల్లి [illegible] దయచేసి కమిటీవారిని కృతజ్ఞులనుగా [illegible]న్నారు.

* * *

శ్రీ [illegible] గారు బాలికల ఉన్నత [illegible] విరాళము [illegible].

* * *

శ్రీయుత రామరెడ్డిగారు బాలికల ఉన్నతపాఠశాలల బీదవిద్యార్థినులకు రాజధానికి [illegible] రూపాయలు [illegible] నాంపల్లి [illegible] పుస్తకములకు దయచేసి [illegible]న్నారు.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ మార్గశిర బ॥ ౧౦

సోమ వారము

ఆయుర్వేదము

దేవరకొండలో జరిగిన ద్వితీయాంధ్రమహాసభలో ఆయుర్వేదమునుగూర్చి చేయబడినతీర్మానము ప్రభుత్వమువారి దయాదృష్టి ఆయుర్వేదవిధానముపై యునానీవిధానముపై చూపబడునంతమాత్రముకూడ చూపబడనందుకు ఆంధ్రులు కొఱవబడుచున్నట్లు సూచించెను.

ఆంధ్రులకు ఆయుర్వేదముపై యెందుకింతఅభిమానమని అడుగవచ్చును- ఈ అభిమానము ఒక్క ఆంధ్రులకేగాక భారతదేశములో ముప్పాతిక మందికి కలదు. ఆయుర్వేదము ఈదేశపరిస్థితుల అనుభవమువల్ల జనించినది. కాబట్టి యీదేశపు తత్వమునకు యెక్కువ అనుకూలమైనది. ఇంకొక విశేషము ఇక్కడివారికది చౌక. ఫలములో ఇతరవిధానములకు దీసిపోవునదికాదు. దేశీయ సంస్థానములలో నగ్రగణ్యమగు నీనిజాంరాష్ట్రములో ఆయుర్వేదము యితర విధానములకంటె యెక్కువగ అనుకూలించువారు అత్యధిక సంఖ్యాకులుగ—అధమము నూటికి ౭౦ మందియైనను— నుండియు దయామయులగు ప్రభుత్వమువారి దృష్టి యీవిధానమును పోషించి యెక్కువ ఉపయోగకరముగ జేయువిషయమై ఆకర్షింపబడకుండుట ఆంధ్రమహాసభవారికి యీరాష్ట్రమున నొక గొప్పలోపముగ గన్పించుట యుక్తమే.

కాని ప్రజాభిప్రాయము గట్టిగ ఆవిషయమును కోరనిది ప్రభుత్వమువారుతమంతట తామే ఆయుర్వేద వ్యాప్తికి పూనుకొందురనుట యెక్కడిమాట! ప్రజాభిప్రాయము బలవంతముగా లేదుగనుక ద్వితీయాంధ్ర మహాసభవారు రాష్ట్రమున ఆయుర్వేదాభివృద్ధికై ఒకమార్గమును సూచించిరి. ఆంధ్రప్రాంతములోనున్న ఆయుర్వేద వైద్యప్రముఖులు నగరములో నొకపాఠశాలను ఏర్పరచి దానికి ప్రభుత్వసహాయమును పొందుటకు ప్రయత్నించవలయుననిరి.

ఈసూచనప్రకారము ఇప్పుడొక పాఠశాల యీనగరములో స్థాపింపబడినందుకు అభినందనము దెలుపుచు మొన్న ఖమ్మములో మహోత్సాహముతో జరిగిన తృతీయాంధ్రమహాసభలో యింకొకతీర్మానము చేయబడినది.

మనమీయొక్కపాఠశాలతో తృప్తిపొందరాదు. ఇతర మార్గములనుకూడ అవలంబించుటవల్ల ఆయుర్వేదవ్యాప్తికి అనుకూలమైనప్రజాభిప్రాయ వాతావరణమును యెక్కువశీఘ్రముగా సంపాదించగల్గుదుము. బ్రిటిషిండియాలో యీవిషయమున ఆయుర్వేదమునుగూర్చి ప్రజలలో ప్రచారమెక్కువగ జరిగినతర్వాత ఆయుర్వేదము యిదివరకు గోల్పోయిన ప్రజలవిశ్వాసమును తిరిగి త్వరత్వరగా చూరగొనసాగినది. అందువల్ల ప్రభుత్వమువారుకూడ ప్రజాభిప్రాయమును త్రోసివేయకూడకని యిప్పుడు స్థానికసంస్థలలో ఆయుర్వేద విధానమును ప్రోత్సహించుటకు అవకాశమిచ్చినారు మొన్న డిసెంబరు ౨౭ వ తేదినాడు ఎలమంచిలిలో జరిగిన అఖిలభారత అనువంశిక ఆయుర్వేద వైద్యులసభవంటి సభలు ఆయుర్వేదోద్ధరణకై పాటుపడుచున్నవి ఆయుర్వేదవిధానములో లోపములని నిరసించుకొన్న నూతనాంశములు ఆయుర్వేదముతో జోడింపబడుచున్నవి. ఆయుర్వేదములో పరీక్షలుచేసి సమర్థులకు సనదులిచ్చు సంఘములున్నవి.

ఇదేవిధముగ మనరాష్ట్రములో కూడ ముఖ్యముగ కేంద్ర ఆయుర్వేద సంస్థయొకటి యుండి దానికి సంబంధములగు తెలుగు, మహారాష్ట్ర కర్నాటక ప్రాంతముల సంఘములును, యేర్పడి యేటేటను మహాసభలు జరిపి ఆయుర్వేదోద్ధరణకును, దాని విలువ హెచ్చించుటకును తగినమార్గముల నాలోచించుటవల్ల యెక్కువలాభము కలుగును. మహారాష్ట్ర ప్రాంతమునకు ఆయుర్వేద మహాసభయొకటియుండ అంతకంటె యెక్కువదగు మనప్రాంతమునకు అటువంటి మహాసభ లేకుండుటయా? ఈసభను జరుపుటకు ప్రభుత్వానుమతి ఆటంకమగునేమోయని జంకవచ్చును. కాని నిరుత్సాహపడక ఎట్లైనను ఆయుర్వేదపోషణమే దీక్షగాదలచి బద్ధకంకణులైనవారు యత్నించుచో వారికి జయముగల్గకపోదనియే మావిశ్వాసము- ఇందుకు తృతీయాంధ్రమహాసభయే నిదర్శనము.

మహా శివరాత్రి

శ్రీశైలమున శ్రీమల్లికార్జునసేవార్థమై వెళ్లు యాత్రికులసముదాయముకొరకు మార్గ మధ్యమందున్న పెద్దచెర్వుఅనుస్థలములో నొక యన్నసత్రమును బ్రః కరివెనసుబ్రహ్మణ్య సోమయాజులవారి కుమారుడు కరివెనసోమసుందరశాస్త్రి జరుపుచున్నారు. యాత్రికులందరు పెద్దచెర్వులో వారిసేవనుబొందుదురని గోరుచున్నాను.

ఇట్లు విన్నవించు

బుధ జన విధేయుడు

ఎచ్. యస్. రామన్న బి. ఏ.

అదిహిందు పంచాయతి కోర్టునాయకుల దరఖాస్తు నామంజూరు

ఇదివరకు ఫాఝార్బజారులో శ్రీయుత రాజారాంగారు అదిహిందుపంచాయతి కోర్టునాయకునిపైన దావపెట్టియున్న ది.వారలకు పరాజయం అయినదికూడ తెలిసియున్నదిగదా. మొన్నశనివారమురోజు ముకదమా జరుపేయు సందర్భములో ముద్దయిలవకీలు శ్రీయుత శేషగిరిరావుగారు రెండుదరఖాస్తులుపెట్టియుండిరి ఏమన,యిదివరకు రాజారాంగారు ఆదిహిందునాయకులను శ్రీయుత మాదిరాజువెంకటరావు ప్రతాపరెడ్డిగార్లతదితరులను సాక్షులుగా పిలిచియుండిరి కాని శ్రీయుత భాజ్జనరసింలువక్కరినె సాక్షిగాతీసుకొని మిగతనాయకులనువదిలిరిగాన వారినిగూడ పిలిపించవలెనని జరపెయుటకునాకుహక్కుగలదు అని అదరఖాస్తులలో నుండెను దానిపైన శ్రీయుత. బూర్గులరామకిషన్‌రావుగారు వాదించిరి. తనుపరి నాజిరసాహెబు నవాబునవాబ్ జంగ్ బహాదుర్ గారు ముద్దయిలదరఖాస్తు కొట్టివేసినారు. రెండవదరఖాస్తు ఏమన, వాదితనవాజ్మూలములో మల్లెశరావుతద్ద అదిహిందునిధులు వ్రాతతీసుకొని చూచినట్లు తెల్పినారుగాన నేను చేయబోవుముకరర భాజ్జనరసింలుపై గావున అవిమల్లెశరావునుండి తెప్పించవలెను. దీనిపైన నాజిరసాహెబుగారు తీర్పుచేసిరిగదా యిప్పుడుఅవిఅవసరములేవు. మీరు ముకర్రరు జరపేయవలెను, ముందుకు చూతురు గానితరువాత, కావునఈరోజు భాజ్జనరసింలుపైన ముకరర్ జరుగగలదు.

అదిహిందు

ఇంగ్లీషునకై అంగ్లప్రొఫెసరు

ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఇంగ్లీషు బోధించుటకొక అంగ్లప్రొఫెసరును ఏర్పరచెదరు ఇతనికి జీతము ౫ ౫౦౦ నుండి ౧౦౦౦ వరకుండగలదు ఈతనికి సివిలుసర్వీసు వారికున్న ఆ వ్రిగించబడును కనుక అచ్చటనుండు సర్వసౌకర్యములు కలుగగలవు. ప్రొఫెసరు చాన్సలరుగారు మేకన్సీగారు ఎంతకాలపు సెలవులలో ఇంగ్లాండు వెళ్లినప్పుడు తాపదవికిగాను వారినితీసికొనివచ్చెదరు ఈప్రొఫెసరువారిభార్య ఇంగ్లాండునుండి వచ్చుట కగువ్యయములను మహాఘనతవహించిన నిజాంప్రభుత్వమువారే భరించెదరని కూడ తెలియుచున్నది.

అజ్మీరు స్పెషలుర్యైలు కమిటీ

ఈకమిటీవారిసభ ౨౮ బహమనునాడుచేలాపురములో జరిగినది. మొదట కొత్వాలుసాహెబుగారి అజ వినుపింపబడినది: పైకము పంచిపెట్టుటకు ౨౮ బహమను ఏర్పరుపబడినది. రానివారికి పైకముదొరకదు ప్రయాణీకుడు స్వయముగా వచ్చుటకు వీలులేనిచో టికెటును ఎవరితోనైన కమిటీవారి వద్దికి పంపవచ్చును.

మాల్గుజారి మాఫి

మీరు ఫారూఖలిఖాన్‌సా॥ (రాక్షసభూమి వగైరా గ్రామముల జాగీర్దారు) ఆగ్రామములలోని రైతులకు రూపాయకు బేడచొప్పున మాల్గుజారిపన్ను మాఫీయిచ్చినారు.

తురకలలో గలియుట

౨౦ రంజానునాడు ముప్పదిరెండేండ్ల వయసుగల వెంకయ్య అనువాడు తురకలలో గలిసెను. క్రొత్తపేరు అబ్దుల్లా యట!

తిరిగివచ్చుట

నవాబు జాల్దరుజంగు బహద్దరు హోంసెక్రటరీగారు అలహాబాదు వెళ్లియుండిరిగదా వారు ౨౮ బహమన్ నాడు తిరిగివచ్చిరి.

నాయబు సదరుసాహెబు కొత్వాలీ సూఫీగారు గుల్బర్గా జిల్లానుండి మరలవచ్చినారు.

ద్రవ్యాపహరణము

కొత్వాలు బల్దాగారు షక్కర్నగరు ద్రవ్యాపహరణ నేరమునకై ఉద్యోగమునుండి తీసివేసిరి. చాలానుచేయవలసినదని ఆజ్ఞాపించినారు. సదరుఅమీను వినరానిచేయలేదుకనుక అతనినుండి సర్కారుపైకమును రాబట్టుకొనుటకై ఆజ్ఞయిచ్చినారు.

బహుమతులు

అసుధము ఉంచుకొనినవారిని పరశోధించుటకై వినియోగించబడిన పోలీసు ఉద్యోగస్థులు బాగుగా చేసినందున వారికి నగదుబహుమానములను కొత్వాలుబహాద్దరుగారు యిప్పించిరి.

మేకన్జీసతి

ఈమెను ఉస్మానియా వైద్యశాలయొక్క ఆలోచనసంఘమున సభ్యురాలిగా నియోగించుకొనిరి

వైద్యశాఖనాజిము

వీరికి కార్యాలయము అగాపుర్లిలుఅను కోటికి మార్చబడినది. రంజానుసెలవులతరువాత యీ మార్పు జరుగగలదు.

బీదరులో ప్లేగు

ఇచ్చట ఈవ్యాధి హెచ్చుచున్నది. ఉద్యోగస్థులు పరిశుభ్రత మొదలగుపనులు చేయుచున్నారు.

మతమనగానేమి? హిందుమత ప్రాముఖ్యత

—

అట్టి యందతత్వమును వేదములు సర్వలోక కళ్యాణము కొరకేర్పడినవి కాని ఒక ప్రత్యేకజాతి కొఱకు కావు.

అభివృద్ధి ప్రకృతి లక్షణము

—

మతమనగానేమి? దీనిపదార్థమును గమనించినయెడల బుద్ధి, జ్ఞానములకు, సంబంధించిన ఒకవస్తువని తెలుపడును. కావున, నిజసంగ్రహమునుసరించి దీనినర్థమును మనమిట్లు చేయవచ్చును. జ్ఞాన, విజ్ఞానముచే ఈశ్వరుని బడయుటకు ఏర్పరుపబడిన యొక నియమమునే మతమందుము. ఈ మహాప్రపంచములో బహువిధములగు మతములుగలవు. ఉ. హిందు. మహమ్మదీయ, క్రైస్తవమొదలగునవి.

ఈశ్వర సేవనుగురించి ప్రతిమతముయొక్క మార్గములు భిన్నములుగలవైనను ముఖ్యోద్దేశమొక్కటియే! అదియెట్లనగా మనుజుడు తనజ్ఞాన పరిపక్వముచే ఈశ్వరుని సాయుజ్యము నొందుట. ఈప్రపంచములో, హిందుమతము ప్రాచీనతననుసరించి. ధర్మజ్ఞాన చింతననుసరించి ప్రఖ్యాతిజెంది ప్రముఖ్యతవహించియున్నది. దీనినేనంతగా విశదీకరింప నవసరములేదు దీనిముఖ్యాధార గ్రంథములు: వేదములు, భగవద్గీత, ఉపనిషత్తులు. ఈమహాగ్రంథములు ప్రపంచమునకు చాటునదేమనగా సర్వసృష్టికారకుడగు భగవంతుడు జగత్ప్రభు. కావునసృష్టి అంతయు సోదరజాలము. లోకకల్యాణముకొరకై పాటుబడుట, ఈశ్వరసేవచేయుట విశ్వమనుబ్రాహ్మణత్వము మనము ప్రకృతినుగురించి బాగుగా నాలోచించితమేని గ్రాహ్యమగునదేమనగా సృష్టిలోని ప్రతివస్తువు అభివృద్ధినొందుచున్నది. అట్టి అభివృద్ధినాటంకించుట పాతకమగును. ఈశ్వరేచ్ఛచేత భిన్నమగును ప్రతివస్తువను రెండుగుణములు సహజము. ఏదశనుండి ఉన్నతదశకు కొన్ని మార్గములుండును. ఆమార్గము లనుసరించి దానిలో [illegible] [illegible] పరిపక్వమందును. ఉ. మొలక. మాన, దూపి మొదలగునవి. ఈప్రకృతిలక్షణ మనుసరించి మానవుని [illegible] నము చేసినను అతనిజీవితము నాలుగుదశలుగా విభజింప వచ్చును.

ప్రథమదశ, శూద్రత్వము, అనగా తమస్సునేకమౌఢ్యము.
ఇది మానవుని జీవితములోని బాల్యవస్థలో కల్పనదశ, కావునచే ఈసమయమున అతనికి గురుశుశ్రూషచేసి, విద్యాభ్యాసముచేయించి సర్వవిద్యల క్రమముగా నేర్పవలెను, లేక ఇరువది సంవత్సరములవరకు చారించుట విధియైయున్నది

ద్వితీయదశ: వైశ్యత్వము, అనగా వివాహానంతర జీవితము ఈదశలో మానవుడుకొద్దిగా స్వార్థపరత్వముండును. ఏలన అతడుకుటుంబ పోషణార్థమై జీవనాధారములగు ముఖ్యమైన వృత్తులు, వ్యవసాయవాణిజ్యాదులలో నేదైననొక దానిస్వీకరించును.
ఇది యును స్వార్థప్రధానమగు దశకావున తామసముతో కూడిన రాజసము దీనియందు సహజగుణము.

తృతీయదశ: క్షత్రియత్వము. అనగా మనుజుడు తనస్వార్థపరత్వమునువిడిచి ప్రజాక్షేమమునకై పాటుబడు దశ. ఈదశయందు రాజసము క్రమముగాతగ్గి సత్వగుణము హెచ్చనారంభించును కావున సత్వముతోకూడిన రాజసవృత్తి ఈదశయందు సహజము.

